# పరణీత

-సి.ఎమ్.అనూరాధ

"ఆంటీ ! మీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి. మీరు ఫ్రీగానే ఉన్నారా!" పరణీత ఫోన్ చేసి అడిగింది. నాతో తనకు పర్సనల్‌గా మాట్లాడే విషయాలేమున్నాయాబ్బా! అనుకుని అదే అడిగాను.

"ఉందాంటీ! మీరు ఫ్రీగా వుంటే ఇప్పుడే వచ్చేస్తాను" అందా అమ్మాయి.

"సరేనమ్మా! తప్పకుండా రా! మీ అంకుల్ ఆఫీస్ పని మీద హైదరాబాద్ వెళ్లారు. పిల్లలు కూడా వాళ్ల అమ్మమ్మ దగ్గరికెళ్లారు. నేను ఖాళీగానే ఉన్నాను" అని చెప్పి ఫోన్ పెట్టేశాను.

పరణీత నాతో పర్సనల్‌గా ఏ విషయం మాట్లాడాలనుకుంటోందో! తను వచ్చేలోగా వంట పూర్తి చేస్తే ఇక తీరిగ్గా మాట్లాడుకోవచ్చని వంట మొదలుపెట్టాను. తను రావడానికి ఎలాగైనా అరగంటపైగా పడుతుంది. పరణీతకి ఇష్టమైన ములక్కాడ సాంబార్, బెండకాయ వేపుడు, కొబ్బరి కారం చేశాను. అప్పడాలు వేయించి వుంచాను. రైస్ కుక్కర్‌లో బియ్యం కడిగి వుంచాను. వంట చేస్తున్నా నా మనసంతా పరణీత చుట్టే తిరుగుతోంది.

ఇంతలో స్కూటీ హారన్ వినిపించింది. వంట పూర్తి కాకుండానే వచ్చేసింది పరణీత. ఇద్దరం కాసేపు కబుర్లు చెప్పుకుంటూ వచ్చి బయట లాన్లో ఛెయిర్స్ వేసుకొని కూర్చున్నాం. వాతావరణం ఎండ లేకుండా బాగా చల్లగా వుంది.

"ఇక చెప్పవచ్చు పరణీత" రిలాక్స్‌డ్‌గా వెనక్కి వాలాను.

"ఆంటీ! నేను వికాస్ అని నా క్లాస్‌మేట్‌ను ప్రేమించాను, అతన్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. కానీ అమ్మా, నాన్న ఇందుకు ఒప్పుకోవడం లేదు. అందువల్ల నేను వికాస్‌తో వెళ్ళిపోవాలనుకుంటున్నాను. వెళ్ళేముందు మీకు చెప్పాలనిపించింది అందుకే చెప్తున్నాను." విషయం డైరెక్ట్‌గా ఏ మాత్ర సంకోచం లేకుండా చెబుతున్న ఆ అమ్మాయిని నిశ్చేష్టురాలనై చూస్తుండిపోయాను.

కాసేపటికి తేరుకుని "నీవేం మాట్లాడుతున్నావో నీకర్థం అవుతోందా" అడిగాను.

"ఇంతకంటే మరోదారి లేదాంటీ! నేను వికాస్‌ను వదిలి ఉండలేకపోతున్నాను" స్థిరంగా అంది.

"ఇలాంటి డెసిషన్ ఎలా తీసుకోగలిగావ్!" పరణీతను ఆశ్చర్యంగా అడిగాను.

"నాకు వికాస్ అంటే ప్రాణం ఆంటీ! అతన్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. అతనూ అంతే. కానీ అమ్మా, నాన్న మా మ్యారేజ్‌కు ఒప్పుకోవడం లేదు. వికాస్ వాళ్ళ పేరంట్స్‌కి ఓ.కే అని అతడు చెప్పాడు. అందుకే ధైర్యంగా అతనితో వెళ్ళి పెళ్ళి చేసుకుంటాను" నిశ్చయంగా చెప్పింది.

నిండా పదహారేళ్ళు లేని ఈ అమ్మాయి ఇలా మాట్లాడుతుందేం! ఈ వయసులో ఈ ప్రేమా, దోమా ఏమిటో నాకర్థం కాలేదు. ఆ అమ్మాయి అంత గట్టిగా చెబుతోందంటే ఒక్కటి మాత్రం అర్థమయింది, నిండా ఆ ప్రేమ అనే ఆకర్షణలో కూరుకుపోయిందని.

ఇది చాలా సెన్సిటివ్ విషయం. నెమ్మదిగా చాలా నెమ్మదిగా ఆ అమ్మాయి మనసు మార్చాలి. లేకుంటే నూరేళ్ళ జీవితం నాశనం చేసుకుంటుంది. కాకపోతే ఇంటర్ కూడా పూర్తి కాని తన క్లాస్‌మేట్‌ని ప్రేమించడం ఏమిటి! అతనితో వెళ్ళిపోతాననడమేమిటి? అసలు ఆ అబ్బాయి తల్లిదండ్రులు ఎలాంటివారో వారు ఒప్పుకున్నారనడానికి సాక్ష్యం ఏమిటి? ఆలోచిస్తూ ఉంటే తల పగిలిపోతున్నట్లు అనిపించింది.

పరణీత మా వారి ఫ్రెండ్, విజయ్‌గారి అమ్మాయి, పిల్లల చిన్నతనంలో మేమంతా ఒకే చోట ప్రక్క ప్రక్క పోర్షన్‌లో ఉండేవాళ్ళం. విజయ్ ఆయన భార్య ప్రమద, వాళ్ళ పిల్లలు పరణీత, ప్రదీప్. చాలా ముచ్చటైన కుటుంబం వాళ్ళది. పిల్లలంటే ఆ తల్లిదండ్రులు ప్రాణం పెట్టేవాళ్ళు.

వాళ్ళకు ఏది కావలసిన ఎంత కష్టమైనాసరే క్షణాల్లో అమర్చిపెట్టేవాళ్ళు. ఆ అమ్మాయి అంటే మరీను. చిన్నతనంలో ఆ అమ్మాయి హెల్త్ బాగా లేకపోవడంతో విజయ్ ఆ పాపని గుండెల మీద పెట్టుకొని పెంచారు. ఆ అమ్మాయికి చిన్న జ్వరం వచ్చినా పరుగెత్తుకుని హాస్పిటల్‌కి తీసుకెళ్ళేవారు. ఇక ఆ పాపకి అన్నం తినిపించాలంటే వాళ్ళమ్మ ఎన్ని ఆటలు ఆడి, పాటలు పాడి తినిపించవలసి వచ్చేది. నడుం విరిగేలా రకరకాల విన్యాసాలు చేసి ఆ పాపను నవ్వించి తినిపించేది.

అప్పటికి మాకింకా పిల్లలు లేరు. ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వల్ల అప్పుడే పిల్లల్ని వద్దనుకున్నాం. లైఫ్‌లో కాస్త నిలదొక్కుకున్నాక పిల్లల గురించి ఆలోచించవచ్చని అనుకున్నాం. మాకు వాళ్ళని చూస్తుంటే ఓ వైపు భయం వేసేది పిల్లల్ని పెంచడం ఇంత కష్టమా బాబూ అని. ప్రమద హౌస్ వైఫ్.

తనకే ఆ పిల్లలని పెంచడానికి రోజుకి ఇరవై నాలుగు గంటలూ సరిపోవడం లేదు. ఇక ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్న నేను నా పిల్లల్ని ఎలా పెంచగలను అనిపించేది. చివరకు భగవంతుడి దయవలన మా ఇద్దరి ఉద్యోగాలు పర్మనెంట్ అయి ఆర్థికంగా నిలద్రొక్కుకున్నాం. ఆ తర్వాత మా పిల్లలు శ్రేయ, సన్నిధ్ మా ఇంట్లోకొచ్చారు. మా పిల్లల పసితనంలో వెనుకాముందూ ఎవరూ లేని వాళ్ళం కావడంతో, విజయ్ ఆయన భార్య మాకెంతో సహాయం చేశారు.

అలా మా పిల్లలు దాదాపుగా వాళ్ళింట్లోనే పెరిగారు. అలా మా ఇద్దరి కుటుంబాల మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది.

వాళ్ళ పిల్లలు మా ఇంట్లో, మా పిల్లలు

వాళ్ళింట్లో ఎంతో ఫ్రీగా ఉంటారు. పరణీతని ఆమె పేరెంట్స్ అంత ప్రేమగా, ప్రాణంగా పెంచారు.

ఇప్పుడు తన వాళ్ళని మర్చిపోయి, వాళ్ళ కిష్టం లేకుండా, ఇలాంటి డెసిషన్ ఎలా తీసుకోగలిగింది అనే విషయం నాకాశ్చర్యంగా ఉంది.

కొద్ది రోజుల పరిచయంతో ఆ అబ్బాయి ప్రాణం అయ్యాడు. ఇన్నేళ్ళు పెంచిన తల్లిదండ్రులు ఇప్పుడు తనకి అవసరం లేకుండా పోయారు.

ఆలోచన నుండి బయటపడి ఆ అమ్మాయి వైపు చూశాను. తన కళ్ళలో ఓ రకమైన ఆశ తళుక్కుమంటూంది. నేను తన చెప్పిన విషయం తన సైడ్‌లో ఆలోచిస్తున్నానని అనుకున్నట్లుంది.

పరణీతని, తన స్ట్రాంగ్ డిటర్మినేషన్‌ని చూస్తుంటే ఇప్పుడు మనం గట్టిగా అరిచి, తిట్టి లాభం లేదనిపించింది. తనకిప్పుడు నెగిటివ్‌గా చెప్తే ఆక్సెప్ట్ చేసే స్థితిలో లేదు. ఈ అమ్మాయిని నెమ్మది, చాలా నెమ్మదిగా కన్విన్స్ చేయాలి. ఎందుకంటే తను చాలా నిశ్చయంగా ఉంది తన నిర్ణయం కరెక్ట్ అని. పరణీత తల్లిదండ్రులు ఈ విషయం మీద గట్టిగా రిజెక్ట్ చేసినట్లున్నారు. తను మరీ మొండిగా తయారయిందని అర్థమయింది.

నెమ్మదిగా వాతావరణాన్ని చల్లబరిచాను. భోజనం వడ్డిస్తూ నా వంట గురించి, తనకు ఏ ఏ ఐటమ్స్ నచ్చాయి అంటూ అడుగుతూ టాపిక్ మార్చేశాను. పరణీత సాయంత్రం వరకూ ఇక్కడే ఉంది. నేనిక ఆ టాపిక్ తీసుకురాకుండా వేరే విషయాలు మాట్లాడాను.

ఇద్దరం జోక్స్ వేసుకుంటూ సరదాగా గడిపాం.

తను వెళ్ళేముందు చెప్పాను "పరణీతా! నీవు ఆ అబ్బాయితో వెళ్ళిపోవాలనే ఆలోచన కట్టి పెట్టు. నేను మీ అమ్మా నాన్నలతో మాట్లాడి నీ పెళ్ళి జరిపిస్తాను."

బైక్ స్టార్ట్ చేస్తూ చెప్పింది పరణీత "ఆంటీ! మీరు నాకు తప్పకుండా హెల్ప్ చేయాలి" అంటూ.

"తప్పకుండా చేస్తానమ్మా! నీవు జీవితంలో తప్పటడుగు వేయాలనుకుంటున్నావు. అది తప్పటడుగు కాకుండా నేను తప్పకుండా నీకు సహాయం చేస్తాను" మనస్ఫూర్తిగా అనుకున్నాను.


★★★

పరణీతకు తెలియకుండా వాళ్ళమ్మా నాన్నలతో ఈ విషయం గురించి అడిగాను. ఇద్దరూ బావురుమన్నారు.

"చూశావా మధూ! అది ఈ వయసులో ఈ ప్రేమ ఏమిటో? పెళ్ళి ఏమిటో? మాటెత్తితే ఆ అబ్బాయినే పెళ్ళిచేసుకుంటానంటుంది. ఎలా పెంచాం దానిని! ప్రాణానికి ప్రాణంలా చూసుకున్నందుకు అది చేసిన నిర్వాకం చూడు! ఇక నుంచి ఆ అబ్బాయితో మాట్లాడావంటే ఏం జరుగుతుందో చూడు అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చాం" అంటూ చెప్పారు.

అప్పుడు చెప్పాను, పరణీత మా ఇంటికి వచ్చిన విషయం తను తీసుకున్న నిర్ణయం వినగానే హతాశులయ్యారు. ఆ అబ్బాయితో పరణీత వెళ్ళిపోవాలనుకుంటోంది అనే విషయం అసలు జీర్ణించుకోలేక పోయారు. కోపంతో చిందులు త్రొక్కారు రేపటి నుంచి దానిని కాలేజీ అన్నీ మానిపించి ఇంట్లోనే ఉంచుతాం అంటూ

నేను వారించాను "మీరు చేయబోతున్న పని కరెక్ట్ కాదండి! ఎన్ని రోజులని ఇంట్లో బంధించి కాపలా ఉండగలం చెప్పండి! కాస్త ఏమరుపాటుగా ఉన్నప్పుడు చూసుకుని వెళ్ళిపోతుంది.



అలా కాకుండా అమ్మాయికి అర్థం అయ్యేలా చెప్పి ఆ ఆలోచన రాకుండా చేద్దాం.''

"అది అయ్యేపనే అంటారా!'' దిగాలుగా అన్నారు ఇద్దరూ. వాళ్ళ ముఖాలనిండా నిరాశ గూడు కట్టుకుని ఉంది.

"తప్పకుండా అవుతుంది మీరు నామీద నమ్మకం ఉంచండి. నేను అమ్మాయిని కన్విన్స్ చేస్తానుగా!'' ధైర్యం చెప్పాను.

"అమ్మా మాధవీ నీమీదే భారం వేస్తున్నాం. నీ కన్నబిడ్డ అనుకని నీవే దానిని కాపాడాలి'' విజయ్‌గారు నా చేతులు పట్టుకుని అర్థించారు.

"మీరు ధైర్యంగా ఉండండి అన్నయ్యగారూ! పరణీత విషయం నేను చూసుకుంటానుగా'' మరోసారి ఇద్దరికీ ధైర్యం చెప్పి పంపించాను.

***

ఓ వారం రోజులు ఏమీ మాట్లాడలేదు.


## అరటి, ఉల్లి, రెడ్‌వైన్‌లతో వృద్ధాప్యం దూరం

ఉల్లి, అరటి, బియ్యం, చెర్రీల లాంటి ఆహారాన్ని తింటూ రోజూ రెడ్ వైన్ తాగడం ద్వారా వృద్ధాప్యం ఆలస్యంగా వస్తుందని స్పెయిన్‌లోని గ్రైనడా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డేరియో కాస్ట్రోవిజో నేతృత్వంలోని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ద్రాక్షపళ్ల తొక్కలో ఉండే మెలటోనిన్ వృద్ధాప్యం ద్వారా సంభవించే నష్టాలను తగ్గిస్తుందని వీరు కనుగొన్నారు. మెలటోనిన్ అనేది ఒక సహజ హార్మోను. ద్రాక్ష తొక్కలోనే కాకుండా ఉల్లి, అరటి, బియ్యం, చెర్రీలలో కూడా అధికంగా ఉంటుంది. వేగంగా వృద్ధాప్య దశను చేరుతున్న జన్యుమార్పిడి ఎలుకలపై మెలటోనిన్‌ను ప్రయోగించినప్పుడు వృద్ధాప్య దశను చేరే వేగాన్ని ఇది అడ్డుకున్నట్లు తేలింది. ముప్పై లేదా నలభై సంవత్సరాల వయస్సున్నవారు రోజూ మెలటోనిన్ సప్లిమెంట్‌ను తీసుకున్నట్లయితే వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా వస్తాయి.

## చెర్రీపండ్ల సుగుణాలు

శీతాకాలంలో చర్మానికి నిత్యం తేమ అందించే సరికొత్త న్యూట్రామాయిస్ట్ మాయిశ్చరైజర్‌ను లోటస్ హెర్బల్ విడుదల చేసింది. అన్నిరకాల చర్మ తత్వాలకు సరిపడేలా రూపొందించారు. చెర్రీ, అల్ఫాహైడ్రాక్సీ ఫ్రూట్ యాసిడ్స్ సుగుణాలు కలిగిన ఈ మాయిశ్చరైజర్ చర్మాన్ని రోజంతా తేమగా ఉంచుతుంది.

-కె.మంజువాణి




వారం రోజుల తరువాత తిరిగి పరణీతను ఇంటికి పిలిచాడు. ఇంట్లో ఎవరూ లేరు.

"ఆంటీ! అమ్మావాళ్ళతో మాట్లాడారా? ఏమన్నారు? ఒప్పుకున్నట్లేనా?'' వచ్చీ రాగానే ఆశగా అడుగుతున్న ఆ అమ్మాయిని చూస్తుంటే అనిపించింది.

పిల్లలు ఇంత చిన్న వయసులో ఇలాంటి ఆకర్షణలకు లోబడడానికి కారణం ఏమిటీ అని! నేడు వస్తున్న సినిమాలా? చుట్టూ పరిస్థితులా?

"మాట్లాడానమ్మా! మీ పేరంట్స్ మీ పెళ్ళికి ఒప్పుకున్నారు'' నా మాటలు నోట నుంచి రాకముందే నన్ను చుట్టేసింది.

"ఆంటీ! నాకు తెలుసు మీరు తప్పకుండా హెల్ప్ చేస్తారని'' ఆనందంలో తబ్బిబ్బవుతూ చెప్పింది.

కిచెన్‌లోకి పరుగెత్తి పంచదార తెచ్చి నోరు తీపి చేసింది.

"ఓకే పరణీతా! ఇప్పుడు నువ్వు హ్యాపీ కదా! ఇక ఆ అబ్బాయితో వెళ్ళిపోవడం అనే ఆలోచన చెరిపెయ్. అమ్మానాన్న గౌరవంగా మీ పెళ్ళి త్వరలోనే చేసే ఆలోచనలో ఉన్నారు. అంతవరకూ ఇంకో ఆలోచన లేకుండా బాగా చదువుకో'' తన భుజం తట్టి చెప్పాను.

ఆ రోజంతా ఎంతో సంతోషంగా గడిపి వెళ్ళింది పరణీత. ఇక తను త్వరపడి ఆ అబ్బాయితో వెళ్ళదని ధైర్యం వచ్చింది నాకు. ఎందుకంటే అమ్మాయిని కాలేజీ మానిపించి ఇంట్లో నిర్బంధించాలనుకున్న పరణీత తల్లిదండ్రులకు మాటిచ్చాను, ఆ అమ్మాయిని కాలేజీకు పంపించమని, ఎలాంటి అవాంతరము రాకుండా నేనే చూసుకుంటానని.

పాపం పరణీత తల్లిదండ్రులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నట్లు గడుపుతున్నారు ఆ అమ్మాయి ఏం చేస్తుందో ఏమోనని.

***

ఆ వారం గడవనిచ్చి, మళ్లీ ఓ సారి పరణీతతో ఒంటరిగా మాట్లాడే ప్రోగ్రాం ఫిక్స్ చేశాను.

వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంది. పరణీత ఉదయమే వచ్చింది. మెల్లగా మొదలు పెట్టాను.

"పరణీతా! నేను నీ మేలు కోరే ఆంటీనని నా మీద నమ్మకం ఉంది కదా'' అడిగాను.

"ఆంటీ ఎంత మాట! మిమ్మల్ని నేను నమ్మకపోతే నా ప్రేమ విషయం మీకెందుకు చెప్తాను చెప్పండి. మీ మీద నాకు పూర్తి నమ్మకం ఉంది'' అయోమయంగా చూస్తు అంది.

"పరణీతా! మనిషి జీవితంలో కొన్ని దశలు ఉంటాయమ్మా! జీవితం ఒక దశనుంచి ఇంకో దశకు మారినప్పుడు, కొన్ని మార్పులు కలుగుతాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి బాల్యంనుంచి యవ్వనదశలోకి అడుగు పెట్టేప్పుడు, శారీరకంగా, మానసికంగా కొన్ని మార్పులు వస్తాయి. వాటి ఫలితంగానే ఆపోజిట్ సెక్స్ పట్ల ఆకర్షణ కలుగుతుంది. అది కేవలం ఆకర్షణ మాత్రమే. ఆ ఆకర్షణనే ప్రేమ అనుకుని ఎంతోమంది యువతి యువకులు సరిదిద్దుకోలేని పొరపాట్లు చేసి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దానితోపాటే తల్లిదండ్రులను నరకయాతనకు గురిచేస్తున్నారు.''

నెమ్మది నెమ్మదిగానే నేను చెప్పదలచుకున్న విషయాలను విడమరిచి చెబుతుంటే ఆసక్తిగా వింటున్న పరణీతను చూస్తుంటే నేను ఆ అమ్మాయిని కన్విన్స్ చేయగలనన్న ఉత్సాహం కలిగింది నాలో రెట్టించిన ఉత్సాహంతో చెప్పసాగాను.

"పరణీతా! వినడానికి కష్టంగా వున్నా నీకింకో చేదు నిజం చెప్పనా! నా

ఫ్రెండ్ రమను నీవు చూసే వుంటావు. వాళ్ళమ్మాయి కీర్తన కూడా ఇలా చిన్న వయసులో ఓ అబ్బాయిని ప్రేమించి అతనితో వెళ్ళిపోయింది. ఇంట్లో వాళ్ళకు పాపం విషయం చెప్పనేలేదు. నాలుగు రోజుల తర్వాత వాడు ఆ అమ్మాయిని వాళ్ళుంటున్న హోటల్ రూమ్‌కే ఎవరినో పిలిపించి ఈ అమ్మాయిని వాళ్ళకి అమ్మేశాడట. వాళ్ళు తనని ఓ వ్యభిచార కూపం లోకి తీసికెళ్ళారట.

ఆ అమ్మాయి అతికష్టం మీద వాళ్ళమ్మానాన్నలకు ఫోన్ చేసి తన పరిస్థితి వివరించి ఏడ్చిందట. మనసు చంపుకోలేని ఆ తల్లిదండ్రులు పోలీసుల సాయంతో ఆ అమ్మాయిని విడిపించి ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికైతే తీసుకొచ్చారుగానీ ఆ అమ్మాయిని ఏం చేయాలో తెలీలేదు. అందరికీ విషయం తెలిసిపోయింది. అక్కడికి ధైర్యం చేసి తిరిగి కాలేజీకి పంపారు. ప్రతి ఒక్కరూ ఆ అమ్మాయిని కామెంట్ చేశారట. ఏమీ చేయలేక ఆ అమ్మాయి నిద్రమాత్రలు మింగి చనిపోయింది. కన్నవాళ్ళకు తీరని కడుపుకోత మిగిల్చిపోయింది. ఒక్కసారి ఆలోచించు పరణీతా! ఆ అమ్మాయి తీసుకున్న ఆ ఒక్క తప్పుడు నిర్ణయం వల్ల ఎన్ని అనర్థాలు జరిగిపోయాయో! ఏ పాపం తెలీని ఆ తల్లిదండ్రులు దుఃఖంతో కుమిలిపోతున్నారు. కనుకనే పిల్లలు ఏ నిర్ణయమైనా తల్లిదండ్రుల అనుమతితోనే తీసుకోవాలి. ఎందుకంటే అమ్మానాన్న అనుభవం మీద మనకు సరైన నిర్ణయం తెలుపుతారు.

చూడు! నీకింకా పెళ్ళి వయసు రాలేదు. కనుక పెళ్ళి విషయం ప్రక్కన పెట్టు. ఇక వికాస్‌ను మరచిపొమ్మని నేను చెప్పను. కావాలంటే ఓ ఫ్రెండ్‌గా ట్రీట్ చెయ్. పెళ్ళి విషయం కదిపితే విషయం వివరంగా అతడితో చెప్పు. ముందు బాగా చదువుకోవాలని.

ఇది చదువుకునే వయసు కానీ ప్రేమించే వయసుకాదు, పెళ్ళి చేసుకునే వయసు అంతకంటే కాదు. మీ ఆశయాలు... తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చుకోవడానికి సన్నిద్ధం కావలసిన వయసు మీ ఆశయాలు నెరవేర్చుకుని జీవితంలో సెటిల్ అవ్వండి. అప్పటికీ నీ మీద ప్రేమ వుంటే అప్పుడు ఆ విషయం ఆలోచించవచ్చు. అప్పటికి మీ వయసులో పరణితి ఉంటుంది. మంచీ చెడుని డిఫరెన్షియేట్ చేయగలుగుతారు. అనుకోని ప్రాబ్లెమ్స్ ఎదురైతే వాటని ఎదుర్కొనగలిగిన మానసిక స్థైర్యం వస్తుంది. ఈ చిన్న వయసులో ఏం జరిగినా తట్టుకోలేక తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

పరణీతా! నిన్ను మీ పేరంట్స్ ఎంత ప్రేమగా పెంచారో నాకు తెలుసమ్మా! చిన్నప్పుడు నీకు ఆరోగ్యం సరిగా లేకపోతే వీళ్ళు నిద్రాహారాలు మాని నీకు సేవలు చేసి నిన్ను కాపాడుకుని ఈ రోజు ఇంతదానిగా చేశారమ్మా!

నిన్ను డాక్టర్‌గా చూడాలని ఎన్నో కలలు కన్నారు. అలాంటి అమృతమూర్తులయిన నీ తల్లిదండ్రుల గుండెలపై గాయం చేయకు కన్నా! ప్లీజ్! నీవే ఆలోచించుకో! నీకు ఎన్ని రోజులు టైమ్ కావాలన్నా ఇస్తాను. బాగా ఆలోచించుకుని నీ డెసిషన్ నాకు చెప్పు సరేనా.'' పరణీత తలను నిమురుతూ నేను చెప్పవలసినదంతా చెప్పాను.

పరణీత అలాగే ఆలోచిస్తూ కూర్చుంది. నాకు కావలసినది అదే! ఆ అమ్మాయి ఒక్కసారి తన మనసులోకి వెళ్ళి ఆలోచిస్తే ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోదు.

ఎవ్వరైనా కాసేపు నిదానంగా కూర్చుని పరిస్థితిని ఆలోచిస్తే తప్పకుండా సరైన నిర్ణయమే తీసుకుంటారు. నా ఆశ వమ్ముకాలేదు. కాసేపటికి పరణీత నోరు విప్పింది.

"ఆంటీ! మీరు చెప్పిందే నిజం నేను ఇక వికాస్‌ను మర్చిపోయి బాగా చదువుకుని మెడిసిన్ కంప్లీట్ చేసి డాక్టర్‌నవుతాను'' ఖచ్చితమైన స్వరంతో అంది.

నా కళ్ళు ఆనందంతో మెరిసాయి.

పరణీత మెల్లగా అంది.


"ఆంటీ! జరిగిన విషయానికి నేను చాలా సిగ్గుపడుతున్నాను. సినిమాలు చూసి, పిచ్చి కథలు చదివి నేను కలల్లో తేలిపోతూ జీవితాన్ని ఎంత నాశనం చేసుకోబోయానో తలుచుకుంటనే భయం వేస్తుంది. ఆంటీ! ఇంకో విషయం! నా సంగతి తెలిసి అమ్మ నాన్న తిడుతుంటే నాకు నా నిర్ణయం తప్పని అనిపించనే లేదు.

మీరిలా అన్ని విషయాలు నిదానంగా విడమరచి చెబుతుంటే నాకు నా తప్పు తెలిసి వచ్చింది. నా జీవితాన్ని నాశనం కాకుండా కాపాడిన మీకు చాలా చాలా థ్యాంక్స్'' మనస్ఫూర్తిగా చెప్పి నా కాళ్ళకు నమస్కరించింది పరణీత.



## రిషీకపూర్ వీరాభిమానిని!

దీపికా పదుకొనే సరికొత్త బాయ్‌ఫ్రెండ్ రణబీర్ కపూర్ అనే సంగతి బాలీవుడ్డంతా కోడై కూస్తోంది కదా! ఈ నేపథ్యంలోనే దీపిక మాట్లాడుతూ- 'నిజంగా రిషీ అంకుల్ (రణబీర్ తండ్రి) ఎంతో మంచివారు. అలాగే నీతూ ఆంటీ కూడా చాలా ఫ్రెండ్లీగా వుంటారు. నేను చిన్నప్పటి నుంచీ రిషీ కపూర్ వీరాభిమానిని. కానీ ఇలా రణబీర్‌తో కలిసి వాళ్లను కలుస్తానని కలలో కూడా అనుకోలేదు. తరచూ నేను వాళ్లింటికి రణబీర్‌తో కలిసి వెళుతున్నాను. మా నాన్న ప్రకాష్ తనని తాను అప్పట్లో రిషీకపూర్‌లా వుంటానని చెప్పుకునేవారు' అని నవ్వుతూ చెబుతోంది దీపిక.



"బాగా చదువుకుని కలకాలం చల్లగా వర్ధిలమ్మా" సంతోషంగా దీవించాను.

***

పరణీత తల్లిదండ్రులకు ఈ శుభవార్త సర్‌ప్రైజింగ్‌గా నేనూ, పరణీత ఇద్దరం కలిసి వినిపించాము.

ఎంతో సంతోషపడ్డారు వాళ్ళు.

తర్వాత ఆ అమ్మాయి కాలేజ్‌కి వెళ్ళినప్పుడు ఇద్దరూ కలిసి మా ఇంటి కొచ్చారు.

"నీ చల్లని నోటితో ఎలా చెప్పావో, ఏం చెప్పావో మాధవీ! మేమెంత చెప్పినా, తిట్టినా వినని పాప నీ మాట వినింది. మా పరువు నిలబడింది. మా గుండెల్లోని బరువు వెళ్ళిపోయింది. ఇప్పటికి మా మనసు ప్రశాంతంగా ఉంది" కళ్ళనీళ్ళతో కృతజ్ఞతలు తెలిపారు.

"ఇందులో నేను చేసినదేమీ లేదండి! కాకపోతే కాస్త సంయమనం పాటించాను అంతే. మనం పిల్లల్ని తిట్టి దండించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. అంతకంటే నెమ్మదిగా వాళ్ళకర్థమయేలా చెప్పడం మంచిది. చాలామంది తల్లిదండ్రులకీ, పిల్లలకీ మధ్య ఈ కమ్యూనికేషన్ గ్యాప్ ఉంటుంది. అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు తల్లిదండ్రులు దాచకుండా విషయాన్ని ఫ్రెండ్స్‌కుగానీ, శ్రేయోభిలాషులకుగానీ వివరంగా చెప్పి సమస్య సాల్వ్ చేసుకోవాలి. లేదంటే పరిస్థితి చేయిదాటవచ్చు. పేరెంట్స్‌కీ, పిల్లలకూ సరైన అవగాహన లేనప్పుడు పిల్లలు గట్టిగా దండించి చెబితే అస్సలు వినరు. పేరెంట్స్ ఏది వద్దన్నారో అదే చేయాలనుకుంటారు. పరణీత ఆ కోవకు చెందిన అమ్మాయి అని అర్థమయింది. ఇటువంటి పిల్లలు విషయాన్ని నిదానంగా అర్థమయ్యేలా విడమరచి చెబితే బాగా అర్థం చేసుకుంటారు.

కనుక మనం ఇటువంటి పిల్లల విషయంలో ఓర్పుగా చాలా నెమ్మదిగా ప్రవర్తించాలి. ఇంకా వినకపోతే ఫ్రెండ్స్ సలహా తీసుకోవాలి. అంతేగాని తొందరపడితే లాభం వుండదు. తనను బయటకు రాకుండా ఇంట్లో బంధించి ఎన్ని రోజులు ఉంచగలం చెప్పండి. అలా చేయడం వల్ల తన మనసేమైనా మారుతుందా! లేదు! అందువల్ల ఏమైనా ప్రయోజనముంటుందా! అందుకే అలాంటి పరిస్థితుల్లో నెమ్మదిగా పిల్లలకు అర్థమయ్యేలా చెప్పి వారి మనసు మార్చాలి. నేను చేసింది అదే. అంతకంటే ఏం లేదు. ఇక తను మారిపోయింది. ఇప్పుడు తను స్వతంత్రంగా ఆలోచించగలుగుతుంది. ఇక మనకేం భయం లేదు. చూస్తుండండి! పరణీత అనుకున్నది సాధిస్తుంది" అని వారికి ధైర్యం చెప్పి పంపించాను.

నేననుకున్నట్లే తనలో చాలా మార్పు వచ్చింది. ముందుగా వికాస్‌కు తను బాగా చదువుకోవాలని అనుకుంటున్నానీ, తనది నిజమైన ప్రేమ అయితే తన చదువు పూర్తయ్యేవరకు వెయిట్ చేయమనీ చెప్పిందట. ఆ రోజు నుంచీ ఆ అబ్బాయి ఇక ఈ అమ్మాయిని వదిలేసి వేరే గర్ల్‌ఫ్రెండ్‌ను వెదుక్కున్నాడట. వికాస్‌ది ఎంత ఘాటైన ప్రేమనో ఆ అమ్మాయికి అర్థమయింది. ఇక పూర్తిగా చదువుకే అంకితమయింది. ఎప్పుడైనా మనసు డిస్ట్రబ్ అయితే నా దగ్గరికొచ్చి మాట్లాడి వెళ్ళేది. అందరం ఊహించినట్లే ఇంటర్ మంచి మార్కులతో పాసై ఎంసెట్‌లో మంచి ర్యాంక్ తెచ్చుకుని మెడిసిన్‌లో చేరింది.

***

చూస్తుండగానే మెడిసిన్, ఎమ్.డి. పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టింది. ప్రాక్టీస్ పెట్టిన రోజు ఫంక్షన్‌కు నేను వెళ్ళగానే పరణీత ఆమె తల్లిదండ్రులు అందరూ నన్ను చుట్టుముట్టారు.

"పాప ఈ రోజు డాక్టర్ అయిదంటే అంతా నీ చలవే మాధవీ!" అంటూ.

నాక్కూడా పరణీతను డాక్టర్‌గా చూస్తుంటే ఎంతో గర్వంగా అనిపించింది.

నా కాళ్లకు నమస్కరించి పరణీత ఆనంద బాష్పాలతో నా చేతికో గిఫ్ట్ అందించింది.

ఆ ప్యాక్ మీద అందమైన దస్తూరీతో వ్రాసివుంది.

"చేజారిపోతున్న నా జీవితాన్ని ఆదుకుని తిరిగి నాకందించిన అమృతమూర్తికి అశ్రునయనాలతో పరణీత" అని.

తృప్తిగా వెనక్కు తిరిగాను నేను.



## అనుష్క అదృష్టం?

గ్లామరస్ హీరోయిన్‌గా అనుష్కకి ఇటీవల కాలంలో మంచి పాపులారిటీయే వచ్చినా డాన్, ఒక్క మగాడు చిత్రాలు పరాజయం పాలవడంతో ఆమెకి నిరాశ కలిగించాయి. దాంతో పాటే నిర్మాతలలో అనుష్క గురించి ఆసక్తి తగ్గడం కూడా సహజమే. తన దృష్టిని ఇప్పుడు మెల్లగా తమిళం వైపు అనుష్క మళ్లిస్తోందని ఆమె సన్నిహితులు చెప్పుకుంటున్నారు. ఆమధ్య మాధవన్ హీరోగా 'రెండు' అనే సినిమా తర్వాత అనుష్క తమిళ సినీ రంగంవైపు వెళ్లలేదు. ఇప్పుడు తిరిగి తమిళ సినీరంగంవైపు దృష్టి సారిస్తోందిట.

